# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
## కేంద్ర కమిటీ

**పత్రికా ప్రకటన**

**18 జులై, 2022**

### నూతన అటవీ సంరక్షణ నియమాలను తిప్పికొట్టండి!

జూన్ 28వ తేదీన పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ చేసిన నూతన అటవీ సంరక్షణ నియమాలను భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఏ రకమైన రాజ్యాంగపర లాంఛనాలనూ పాటించకుండా, 1980 నాటి అటవీ సంరక్షణ చట్ట అమలు కోసం ఉన్న ఈ నియమాలను సవరించడం మూలవాసీ ప్రజల యావత్తు చట్టాలను, హక్కులనూ, ముఖ్యంగా 1996 నాటి గ్రామసభలకు అధికారం ఇచ్చిన పెసా, 2006 నాటి అటవీ హక్కుల చట్టాల ఉల్లంఘన. ప్రభుత్వం నుంచి ఇబ్బంది లేకుండా అనుమతి పొందేందుకు ఈ నియమాలు సామ్రాజ్యవాదులకు, అదానీ, అంబానీల వంటి దళారీ నిరంకుశ బూర్జువా కంపెనీలకు ఉపయోగపడతాయి.

గడచిన 75 సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటున్న ఆదివాసీ రైతులకు హక్కులు కల్పించిన 2006 అటవీ హక్కుల చట్టాన్ని ప్రస్తుత నియమాలు ఉల్లంఘిస్తున్నాయి. అలాగే అటవీ భూమిని సాగు చేసుకునేందుకు గ్రామ సభ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసిన 2013 నాటి సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నాయి.

ఐదు హెక్టార్లకు మించిన అటవీ భూమిలో సాగేతర కార్యక్రమాలు నిర్వహించాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అటవీ సలహా కమిటీ అనుమతి తీసుకోవాలి. 2009 తరువాత రాష్ట్ర ప్రభుత్వం భూమికి సంబంధించిన స్పష్టత ఇస్తే తప్ప కమిటీ ఏ ప్రతిపాదనలనూ స్వీకరించరాదని పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అయితే ఆ తరువాత కాలంలో గ్రామసభ హక్కులకు విరుద్ధంగా మంత్రిత్వ శాఖ అనేక ఆదేశాలు ఇచ్చింది.

మొట్టమొదటగా 2003లో జారీ చేసిన నియమాలకు విరుద్ధంగా చేసిన ఈ నూతన నియమాల ప్రకారం ఈ కమిటీ ఒక ప్రాజెక్టును ఆమోదించి, ఇక మిగిలిన ప్రక్రియనంతా సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వానికి విడిచిపెడుతుంది. అంటే, ప్రతిపాదనను ఆమోదించేందుకు స్థానిక ప్రభుత్వ అధికారులను పూర్తి అధికారాలు ఉంటాయి. 2019లో కమిటీకి అందిన మొత్తం 240 ప్రతిపాదనలలో 193 ప్రతిపాదనలను ఈ కమిటీ సిఫార్సు చేసింది. ఈ సిఫార్సు ప్రకారం రోడ్లు, రైల్వే మార్గాలు, గని తవ్వకాలు, నీటి పారుదల, ప్రాథమిక సౌకర్యాల కల్పన, విద్యుత్తు ప్రాజెక్టుల కోసం 9,220.64 హెక్టార్ల అటవీ భూమిని జప్తు చేసుకోవచ్చు. చాలా కాలంగా మూలవాసీల చట్టాలను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు దాన్ని చట్టబద్ధం చేసిందని దీనిని బట్టి అర్థం అవుతుంది.

భాజపా నేతృత్వంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వ హిందుత్వ ఎజెండాలో భాగమే ఈ నూతన అటవీ సంరక్షణ నియమాలు. ఈ నియమాల వల్ల ఆదివాసీ ప్రజలకే కాకుండా, సమాజంలో యావత్తు వర్గాలు, సెక్షన్‌లకు సంబంధించిన దేశ ప్రాకృతిక సంపదకు పెను ముప్పు ఏర్పడుతుంది. అందువల్ల, యావత్తు విప్లవ, ప్రజాస్వామిక, ఆదివాసీ, మానవ హక్కుల సంఘాలు, ప్రజాహిత ఎన్‌జీఓలు, వ్యక్తులు ఈ నియమాలను తిప్పికొట్టేందుకు పెద్ద ఎత్తున సమీకృతులు కావాలి. విజయవంతమైన రైతుల పోరాట స్ఫూర్తితో ఈ నియమాలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటం చేయవలసిందిగా కేంద్ర కమిటీ యావత్తు పీడిత వర్గాలు, సెక్షన్‌లు, దేశభక్తులకు పిలుపునిస్తున్నది. దీనికి సంబంధించి బిల్లు తీసుకువచ్చే అవకాశం ఉన్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల సందర్భంగా నిర్దిష్ట కార్యక్రమం తీసుకోవలసిందిగానూ, రానున్న ఆగస్టు 9వ తేదీ అంతర్జాతీయ మూలవాసీ దినాన ఈ నూతన నియమాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టవలసిందిగానూ పిలుపునిస్తున్నది.


**అభయ్**
**అధికార ప్రతినిధి**
**కేంద్ర కమిటీ**